ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 14 | పేజీలు: 6 | వెల: రూ.3/- | మంగళవారం 28 ఏప్రిల్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

## కేసీఆర్ పార్టీకే మనుగడ లేదు...

# కొత్త పార్టీ సంగతి తర్వాత

**కవిత పార్టీపై స్పందించిన సీఎం.. 'కొత్త పార్టీ సంగతి తరువాత ఉన్న పార్టీ ఉంటుందా ఊడుతుందా?**

**బీఆర్ఎస్ పార్టీకి గతం ఉంది భవిష్యత్ లేదు**

**ఉద్యమం అప్పుడు ఎలా మాట్లాడినా సహించారు' - చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్, ఏప్రిల్ 27 (ప్రభాత ఉదయం)**

కవిత కొత్త పార్టీ (తెలంగాణ రాష్ట్ర సేన) ఏర్పాటుపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. కొత్త పార్టీ సంగతి తరువాత, ముందు ఉన్న పార్టీ (బీఆర్ఎస్) ఉంటుందా? ఊడుతుందా? కేసీఆర్ పార్టీకే మనుగడ లేదని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీకి గతం ఉంది తప్ప, భవిష్యత్ లేదని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం అప్పుడు వారు ఎలా మాట్లాడినా సహించారన్న ఆయన, అధికారంలో ఉన్న పదేళ్లు కూడా అలాగే మాట్లాడారని అన్నారు.

కేసీఆర్ చావు నేనెందుకు కోరుకుంటా : కేసీఆర్ కుటుంబానికి, బీఆర్ఎస్ పార్టీకి ప్రజలతో ఎలాంటి సంబంధాలు లేవని ధ్వజమెత్తారు. కేసీఆర్ కుటుంబమంతా ఒక్కటేనని, రంగు, రుచి లేదని వ్యాఖ్యానించారు. వారు నటిస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ ప్రాంగణంలో సీఎం రేవంత్‌రెడ్డి విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కేసీఆర్ విశ్రాంతిలో ఉన్న ప్రజాప్రతినిధి అని, ఆయన చావును తానెందుకు కోరుకుంటానని సీఎం రేవంత్ అన్నారు. ఆయన ఆరోగ్యంగా ఉ ఒటేనే తమకు మంచిదన్న రేవంత్ రెడ్డి, కేసీఆర్ మర మనిషో కాదో కుటుంబ సభ్యులకే తెలియాలన్నారు. వివక్ష లేని పాలన కాంగ్రెస్‌దని, తమకు ప్రతిపక్షమే లేదన్నారు.

కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే కవిత మాటలకు సమాధానం చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. కవిత చెబుతున్నట్లు కేసీఆర్ ఎవరి బందీలో ఉన్నారని, కేసీఆర్ మర మనిషా మనసున్న మనిషా అని కవితకు జవాబివ్వాలన్నారు. బీజేపీతో పొత్తు పెట్టుకోనని కేసీఆర్ దేవుడిపై ఒట్టు వేస్తారా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎక్స్‌పైరీ గడువు తీరిందని ఇక ఆ పార్టీతో పనిలేదని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ చచ్చిన శవంతో సమానమని, కేసీఆర్ తన శత్రువు కాదని కేవలం రాజకీయ ప్రత్యర్థి మాత్రమే అన్నారు. కేసీఆర్‌కు చెడు జరగాలని కోరుకుంటోంది ఆయన కుటుంబమేనని అన్నారు.

కేంద్రంపై ఒత్తిడి తెస్తాం : పీసీ ఘోష్ కమిషన్ నివేదికను హైకోర్టు తప్పుపట్టలేదని, కొన్ని సాంకేతిక లోపాలున్నాయని మాత్రమే చెప్పిందని అన్నారు. నివేదిక ఆధారంగా చర్యలు వద్దని కోర్టు చెప్పినట్లు తెలిపారు. కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ తర్వాతే చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని అవకతవకలపై సీబీఐ విచారణ జరపాలని కేంద్రంపై ఒత్తిడి తెస్తామని పేర్కొన్నారు. సీబీఐ వివరాలు కోరితే ..మిగతా 2లో




**ప్రజా సమస్యలపై పోరాడేవారికే**

## వచ్చే ఎన్నికల్లో టికెట్లు ఇస్తాం

### బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

**రాష్ట్రంలో రైతుల పరిస్థితి దిగజారిపోయిందన్న కేసీఆర్**

**తెలంగాణలో ఏం జరుగుతోందో అర్థం కావట్లేదని వ్యాఖ్య**

**తెలంగాణ ప్రజలు ఆవేదన చెందుతున్నారన్న మాజీ ముఖ్యమంత్రి**

**హైదరాబాద్, ఏప్రిల్ 27 (ప్రభాత ఉదయం)**

ప్రజా సమస్యలపై ప్రజాక్షేత్రంలో పోరాడేవారికే వచ్చే ఎన్నికల్లో టికెట్లు ఇస్తానని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పష్టంచేశారు. సభ్యత్వ నమోదులో లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. లేదంటే ఉద్వాసన తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రైతుల పరిస్థితి అధ్వాన్నంగా మారిందన్న కేసీఆర్ పండిన ప్రతి గింజను కొనుగోలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. ఇదే సమయంలో ఇప్పుడున్న స్థానాల్లోనే మహిళా రిజర్వేషన్లను అమలు చేయాల్సిందేనని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పాటు గురించి కర్ణాటక బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని మాజీ సీఎం కేసీఆర్ మండిపడ్డారు. ఆయన చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఒక్కమాట మాట్లాడలేదని, బీఆర్ఎస్ ఎంపీలు లోక్‌సభలో ఉండి ఉంటే రణరంగం సృష్టించేవాళ్లని హెచ్చరించారు. కాళేశ్వరంపై రాజ్యసభలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ మాట్లాడితే బీఆర్ఎస్ పక్షనేత సురేశ్ రెడ్డి గట్టిగా ఖండించారని గుర్తు చేశారు. రైతుల తెలంగాణ గురించి ..మిగతా 2లో

**బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల**

## ప్రచారానికి తెర

**పోలింగ్‌కు ఈసీ ఏర్పాట్లు**

**ఈనెల 29న రెండో విడతలో భాగంగా 142 స్థానాలకు పోలింగ్**

**సీఎం మమత బెనర్జీ పోటీ చేస్తున్న భవానీపూర్ నియోజకవర్గానికి ఈ దఫాలోనే పోలింగ్**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27 (ప్రభాత ఉదయం)**

బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి తెరపడింది. ఫలితంగా మైకులు మూగబోయాయి. చివరి వరకు ప్రధాన పార్టీలు ప్రచార సభలతో హోరెత్తించాయి. ఎన్నికల హామీలతో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం ..మిగతా 2లో

## ఎమ్మెల్సీలుగా కోదండరాం, మంత్రి అజారుద్దీన్ ప్రమాణస్వీకారం



**ప్రమాణస్వీకారం చేయించిన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

**ప్రమాణ స్వీకారానికి హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి, పలువురు మంత్రులు**

**హైదరాబాద్, ఏప్రిల్ 27 (ప్రభాత ఉదయం)**

ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, మంత్రి అజారుద్దీన్ ప్రమాణస్వీకారం చేశారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డితోపాటు పలువురు మంత్రులు హాజరయ్యారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌లను నియమిస్తూ ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. గవర్నర్ శివ ప్రతాప్ శు క్లా ఆదేశాల మేరకు సాధారణ పరిపాలన శాఖ ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. అది వాస్తవం కాదు : ప్రమాణస్వీకారం అనంతర మంత్రి అజారుద్దీన్ మీడియా మాట్లాడారు. తనకు అవకాశం ఇచ్చిన పార్టీ, రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్సీగా తనను ప్రతిపాదించిన మంత్రిమండలి, పీసీసీకి, రాహుల్‌గాంధీ, ..మిగతా 2లో






**లద్దాఖ్‌లో కొత్తగా**

## ఐదు జిల్లాల ఏర్పాటు

**అమిత్ షా పర్యటన వేళ ఆమోదం**

**కొత్తగా నుబ్రా, షామ్, చాంగ్‌థాంగ్, జన్‌స్కర్, ద్రాస్ జిల్లాలు ఏర్పాటు..**

**లద్దాఖ్‌లో మొత్తం జిల్లాల సంఖ్య రెండు నుంచి ఏడుకు పెరుగుదల**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27 (ప్రభాత ఉదయం)**

కేంద్రపాలిత ప్రాంతమైన లద్దాఖ్‌లో పరిపాలనా సంస్కరణల దిశగా కీలక అడుగు పడింది. ప్రజల దశాబ్దాల కల నెరవేరుస్తూ లద్దాఖ్‌లో కొత్తగా ఐదు జిల్లాల ఏర్పాటుకు లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా ..మిగతా 2లో

**మహిళలకు రక్షణ కల్పించాలంటే**

## మత్తు పదార్థాలపై దృష్టి పెట్టాలి

**మహిళలు, చిన్నారుల భద్రతకు హైదరాబాద్ పోలీసుల ప్రత్యేక కార్యక్రమం: సీఎం**

**మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో స్పందన బృందాలను ప్రారంభించిన సీఎం**

**స్పందన బృందాల కోసం బైకులు, కార్లు**



**హైదరాబాద్, ఏప్రిల్ 27 (ప్రభాత ఉదయం)**

సమాజంలో మహిళలకు రక్షణ కల్పించాలంటే మత్తు పదార్థాలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మహిళలు, చిన్నారుల భద్రతకు స్పందన కార్యక్రమాన్ని హైదరాబాద్ పోలీసుల ఏర్పాటు చేశారు. హాజరైన హాజరైన సీఎం రేవంత్ మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో స్పందన బృందాలను ప్రారంభించారు. ఎంత సంపాదించినా పిల్లలు సరైన దారిలో లేకపోతే ఉపయోగం లేదని ఆయన తెలిపారు. మహిళలు, చిన్నారులపై జరిగే దాడుల్లో మత్తు పదార్థాల ప్రభావం ఉంటుందన్న సీఎం రేవంత్ డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మనం ఎంత సంపాదించినా పిల్లలు సరైన దారిలో లేకపోతే ఉపయోగం లేదని సీఎం పేర్కొన్నారు. డ్రగ్స్ మహమ్మారితో పంజాబ్ రాష్ట్రం నాశనం అయిందని ప్రస్తావించారు. తెలంగాణలో స్కూల్స్ సమీపంలోని దుకాణాల్లో ..మిగతా 2లో




**తెలంగాణలో మరోసారి**

## పెట్రోల్ కొరత!

**బంకుల వద్ద బారులుతీరిన వాహనదారులు**

**హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో పెట్రోల్, డీజిల్ కొరత**

**స్టాక్ ఉన్న పెట్రోల్ బంకుల్లో బారులు తీరిన వాహనదారులు**

**గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని ఆవేదన**

**హైదరాబాద్, ఏప్రిల్ 27 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాష్ట్రంలో మరోసారి పెట్రోల్, డీజిల్ కష్టాలు మొదలయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో పెట్రోల్, డీజిల్ కొరత ప్రజలను ఇబ్బంది పెడుతోంది. రాత్రి నుంచి పలు పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. పెట్రోల్, డీజిల్ ..మిగతా 2లో

## కేసీఆర్ పార్టీకే మనుగడ లేదు...

# కొత్త పార్టీ సంగతి తర్వాత

**మొదటి పేజీ తరువాయి...**

అన్నీ ఇస్తామని, విచారణ మొదలైతే అన్నీ బయటకు వస్తాయని చెప్పారు. సీబీఐ విచారణ కోరితే కేంద్రం 48 గంటల్లో లోపల వేస్తామన్నారని సీఎం గుర్తు చేశారు. సీబీఐ విచారణ కోరినా కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడట్లేదు? అని, విచారణ కోసం కేంద్రం వద్దకు వెళ్తామని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసు కోర్టు పరిధిలో ఉందని తోసిపుచ్చారు.

అసెంబ్లీ భవనాలకు నష్టం కలగకూడదు : పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ ప్రాంగణం ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. అసెంబ్లీ ప్రాంగణం భద్రతను పటిష్టం చేయాలని ఆదేశించారు. అసెంబ్లీ ప్రాంగణంలో చేపట్టాల్సిన పనులపై



అంతకుముందు శాసనమండలి కాన్ఫరెన్స్ హాల్‌లో సీఎం రేవంత్ రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ ప్రసాద్ కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం అధికారులకు పలు సూచనలు చేశారు. సభ గౌరవం పెరిగేలా చర్యలు తీసుకోవాలని, మెంబర్స్‌కు మరింత ప్రైవసీ ఉండాలన్నారు. పబ్లిక్ గార్డెన్‌లో మెంబర్స్ కోసం క్లబ్ ఏర్పాటు చేయాలని, ఈ ప్రాంతంలో సభ్యుల కోసం వాకింగ్ ట్రాక్, క్రీడల కోసం ఏర్పాట్లు ఉండాలని తెలిపారు. వచ్చే సమావేశాల నాటికి సెంట్రల్ హాల్ సిద్ధం కావాలన్నారు. హెరిటేజ్ భవనాలకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

# ప్రజా సమస్యలపై పోరాడేవారికే వచ్చే ఎన్నికల్లో టికెట్లు ఇస్తాం

**మొదటి పేజీ తరువాయి...**

బీజేపీ ఎంపీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే తెలంగాణ కాంగ్రెస్, బీజేపీ నేతలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. తనను ఎన్నోసార్లు, ఎంతో మంది మానసిక క్షోభకు గురిచేశారన్న కేసీఆర్, హైదరాబాద్ విషయంలో రాజీపడాలని సోనియాగాంధీ ఎన్నోసార్లు చెప్పారని గుర్తుచేశారు. సోనియాగాంధీ ఎన్నోసార్లు చెప్పినా తాను రాజీపడలేదని, అది తన చిత్తశుద్ధి అని స్పష్టం చేశారు. ప్రజలకు ఇన్ని కార్యక్రమాలు చేసినా ఎందుకు ఓడామో ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. 60 లక్షల సభ్యత్వాలు ఉన్నా ఎందుకు ఓడిపోయామో ఆత్మ విమర్శ చేసుకోవాలన్న ఆయన రాశి కాదు వాసి ముఖ్యమన్నారు. రాజీనామా చేయమంటే పారిపోయారు : సింగరేణి కార్మికులకు అన్నీ చేసినా ఆ ప్రాంతంలో ఓడిపోయామన్న కేసీఆర్ కాంగ్రెస్ నేతలు అక్రమాలు, భూకబ్జాలకు పాల్పడుతున్నారన్నారు. ప్రజలు విసుగు చెందారని వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజీనామా చేయాలంటే కిషన్‌రెడ్డి పారిపోయారని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుల పరిస్థితి దిగజారిపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ధాన్యం కొనడం చేతకావట్లేదని కేసీఆర్ ధ్వజమెత్తారు. అసలు రాష్ట్రంలో ఏం జరుగుతోందో అర్థం కావట్లేదని తెలిపారు. తెలంగాణ ప్రజలు ఆవేదన చెందుతున్నారని, ఇది ఒక చిల్లర ప్రభుత్వం, ఆ మాటలు ఏంటి? అని దుయ్యబట్టారు. తెలంగాణను కాంగ్రెస్ నాయకులు పెంటకుప్పగా మార్చారని మండిపడ్డారు. అన్ని కమిటీల రద్దు : బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ మినహా మిగతా అన్ని కమిటీలు రద్దు చేస్తూ కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 200 మంది బీఆర్ఎస్ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. బీఆర్ఎస్ సభ్యత్వ నమోదులో సాధారణ సభ్యత్వానికి రూ.10 రుసుము, క్రియాశీల సభ్యత్వానికి రూ.50లుగా నిర్ణయించారు. రాష్ట్రంలో పండిన పంటలన్నీ కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ తీర్మానం చేసింది. మహిళా రిజర్వేషన్లు తక్షణమే అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. పండిన పంటలు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానం చేసింది. పంటల కొనుగోళ్లపై బీఆర్ఎస్ శ్రేణులు ప్రభుత్వాన్ని నిలదీయాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. రైతులకు పూర్తి అండగా నిలవాలని చెప్పారు. సభ్యత్వం కోసం ప్రతి జిల్లాకు ఒక రాష్ట్ర కార్యవర్గ సభ్యుడికి ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు ఇవ్వాలని నిర్ణయించారు.

# మహిళలకు రక్షణ కల్పించాలంటే మత్తు పదార్థాలపై దృష్టి పెట్టాలి

**మొదటి పేజీ తరువాయి...**

గంజాయి చాకలేట్లు అమ్మే పరిస్థితి వచ్చిందన్నారు. వాటిపై ఉక్కుపాదం మోపేందుకు ఆపరేషన్ సేఫ్ స్కూల్ ప్రారంభించిన చామని వెల్లడించారు. మహిళలు, చిన్నారులపై జరిగే దాడుల్లో మత్తు పదార్థాల ప్రభావం ఉంటుందన్నారు. డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు.

డ్రగ్స్ నిర్మూలనలో ఎవ్వరిని వదలం : గతంలో మత కలహాలు ఉన్నప్పుడు పీస్ కమిటీలు బాగా పనిచేసాయన్నారు. ఇప్పుడు అలాంటి సమస్యలు లేనందున డ్రగ్స్ నిర్మూలనలో వారిని భగస్వాములు కావలన్నారు. డ్రగ్స్ నిర్మూలనలో ఎంతటి వారినైనా వదలమని ఉద్ఘాటించారు. ఇటీవల కొందరు ప్రజా ప్రతినిధులను కూడా అరెస్ట్ చేసి జైల్లో పెట్టమని వెల్లడించారు. పోలీసులకు పూర్తి ఆదేశాలు ఇస్తున్నట్లు తెలిపారు. డ్రగ్స్ నిర్మూలనలో రాజకీయ నేతలైనా, సెలబ్రిటీలైనా ఎవ్వరిని వదలే ప్రసక్తేలేదన్నారు.

దేశ అభివృద్ధిలో మహిళా భాగస్వామ్యం : ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ పలు విషయాలను ప్రస్తావించారు. మహిళలకు ఓటు హక్కు ఇవ్వడానికి 150 ఏళ్లు పట్టిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహిళల ఓటు హక్కు కోసం అమెరికాలోనే చాలా సమయం పట్టిందని చెప్పారు. స్వాతంత్ర్యం రాగానే పురుషులతో సమానంగా మహిళలకు ఓటు హక్కు కల్పించారని గుర్తుచేశారు. దేశ అభివృద్ధిలో మహిళలను భాగస్వాములను చేశారని తెలిపారు. మహిళల ఆధ్వర్యంలో పాలనను కాంగ్రెస్ ప్రోత్సహించిందని చెప్పుకొచ్చారు. చట్టాలు, శాసనాలు చేయడానికి మహిళలకు సంపూర్ణ అవకాశం ఇచ్చిందని ప్రస్తావించారు. మహిళలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు వచ్చాయని అన్నారు. గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్ల ద్వారా అవకాశాలు వచ్చాయని తెలిపారు. మహిళలకు అవకాశం ద్వారా పాలనలో భాగస్వామ్యం లభించిందన్నారు.

భద్రత కల్పించడం ప్రభుత్వం బాధ్యత : అసెంబ్లీ, లోక్‌సభలో మహిళలకు రిజర్వేషన్ల కోసం 2013లో రాజ్యసభలో బిల్లు ఆమోదం పొందిందని ప్రస్తావించారు. ఇప్పటికీ మహిళల పట్ల సమాజంలో కొంత వివక్ష ఉందన్నారు. మహిళలకు రక్షణ, పిల్లలకు భద్రత కల్పించడం ప్రభుత్వం బాధ్యత అని స్పష్టంచేశారు. 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమం ద్వారా మహిళలకు రక్షణ కల్పిస్తున్నామని వెల్లడించారు. డయల్ 100, 112 ద్వారా స్పందన బృందాలు 24 గంటలపాటు సేవలు అందిస్తున్నాయని కొనియాడారు. సమస్య వచ్చాక పరిష్కారం కాకుండా సమస్య రాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. సరైన సమయంలో స్పందిస్తే మహిళలు వివక్ష ఎదుర్కొనే పరిస్థితి రాదని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరిట మంజూరు చేశామని గుర్తుచేశారు. సంక్షేమ పథకం మహిళకు అందిస్తే కుటుంబ గౌరవాన్ని కాపాడుతుందన్నారు.

బస్సులకు యజమానులుగా మహిళలు : మహిళా సంఘాలకు రూ.60 వేల కోట్ల బ్యాంకు రుణాలు ఇచ్చామని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలకు సారె పేరుతో చీరలు అందిస్తున్నామని ప్రస్తావించారు. మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీకి రూ.10 వేల కోట్లు ఖర్చు పెట్టామని పేర్కొన్నారు. మహిళా సంఘాల ద్వారా వెయ్యి బస్సులు కొనుగోలు చేస్తున్నట్లు హామీ ఇచ్చారు. బస్సులను ఆర్టీసీకి లీజుకు ఇచ్చి మహిళలను బస్సులకు యజమానులను చేస్తున్నామని వెల్లడించారు.

అదానీ, అంబానీలతో తెలంగాణ ఆడబిడ్డలు పోటీ : సోలార్ ఎనర్జీ గురించి మాట్లాడితే మొదట వచ్చేది అదానీ, అంబానీ పేర్లు వినిపిస్తాయని సీఎం పేర్కొన్నారు. వారితో తెలంగాణ ఆడబిడ్డలు పోటీపడేలా చేస్తున్నామని అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా వెయ్యి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. వెయ్యి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే శక్తి మహిళలకు అందిస్తున్నాం అని తెలిపారు

## లద్దాఖ్‌లో కొత్తగా

# ఐదు జిల్లాల ఏర్పాటు

**మొదటి పేజీ తరువాయి...**

ఆమోదం తెలిపారు. వీటి ఏర్పాటుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌కు ఆమోదం తెలిపినట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఇదొక చరిత్రాత్మక రోజు అని అభివర్ణించియన ఆయన, ప్రజల చిరకాల కోరిక నెరవేరిందని పేర్కొన్నారు.

ఇప్పటివరకు లద్దాఖ్‌లో లేహ్, కార్గిల్ అనే రెండు జిల్లాలు మాత్రమే ఉన్నాయి. ఇప్పుడు కొత్తగా నుబ్రా, షామ్, చాంగ్‌థాంగ్, జన్స్కర్, ద్రాస్ జిల్లాలు ఏర్పాటు కానున్నాయి. దీంతో లద్దాఖ్‌లో మొత్తం జిల్లాల సంఖ్య రెండు నుంచి ఏడుకు పెరగనుంది. లేహ్ జిల్లా నుంచి నుబ్రా, షామ్, చాంగ్‌థాంగ్ అనే మూడు జిల్లాలను ఏర్పాటు చేయగా, కార్గిల్ జిల్లా నుంచి జాన్స్కర్, ద్రాస్ అనే రెండు జిల్లాలను ఏర్పాటు చేశారు. విస్తీర్ణం పరంగా అతిపెద్ద కేంద్రపాలిత ప్రాంతమైనప్పటికీ, జనాభాలో రెండో అతి తక్కువ స్థానంలో ఉన్న లద్దాఖ్‌లో 2011 జనాభా లెక్కల ప్రకారం దీని విస్తీర్ణం 86,904 చదరపు కిలోమీటర్లు ఉండగా జనాభా 2.74 లక్షలుగా ఉంది.

పరిపాలన సౌలభ్యం కోసమే కొత్త జిల్లాలను ఏర్పాటు చేసినట్లు లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా తెలిపారు. కొత్త జిల్లాల ఏర్పాటుతో పరిపాలనా సౌలభ్యం పెరగడంతో పాటు వృద్ధి, ఉపాధికి కొత్త మార్గాలు ఏర్పడనున్నాయని సక్సేనా తెలిపారు. ఈ నిర్ణయంతో లద్దాఖ్‌లోని మారుమూల ప్రాంతాల్లో అభివృద్ధి వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. లద్దాఖ్‌లో ఐదు కొత్త జిల్లాలు ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, 2024 అగస్టులో వెల్లడించారు. త్వరలోనే హోం మంత్రి అమిత్ షా రెండు రోజుల ప్షటు పర్యటించనున్న నేపథ్యంలో తాజాగా ఆ ఐదు జిల్లాలను ఏర్పాటు చేస్తూ లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ ఆమోదముద్ర వేశారు.

**రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా జమ్ము కశ్మీర్**

2019 ఆగస్టు 5న అప్పటి జమ్ము కాశ్మీర్ రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా జమ్ము కాశ్మీర్, లద్దాఖ్‌గా విభజించింది కేంద్ర ప్రభుత్వం. అదే సమయంలో ఆ రాష్ట్రానికి ప్రత్యేక హోదాను కల్పించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 370ని కూడా రద్దు చేసింది. శాసనసభ లేని కేంద్రపాలిత ప్రాంతంగా లద్దాఖ్ కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పాలనలో ఉంది.

## తెలంగాణలో మరోసారి

# పెట్రోల్ కొరత!

**మొదటి పేజీ తరువాయి...**

కొరత వల్ల వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. స్టాక్ ఉన్న పెట్రోల్ బంకుల్లో పెద్ద సంఖ్యలో బారులు తీరారు. గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నో స్టాక్ బోర్డుల దర్శనం : హైదరాబాద్‌లో కొన్నాళ్లుగా సీఎన్‌జీ కొరత కొనసాగుతోంది. సీఎన్‌జీ కోసం బంకుల ముందు ఆటోలు బారులు తీరాయి. పలు జిల్లాల్లోనూ పెట్రోల్, డీజిల్ దొరకటం లేదని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాల్లోనూ పెట్రోల్ బంకుల్లో నోస్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. కొన్నిచోట్ల పెట్రోల్ లభ్యత ఉండగా, డీజిల్‌కు కొరత ఉంది.

సమస్యను త్వరగా పరిష్కరించాలని వేడుకోలు : రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో పెట్రోల్ కొరత ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోంది. రాత్రి నుంచి అనేక పెట్రోల్ బంకుల్లో ఇంధనం అందుబాటులో లేకపోవడంతో బంకులు మూసివేశారు. దీంతో ఉద్యోగులు, ఇతర పనుల కోసం బయటకు వెళ్లాల్సిన వారు అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు. మరికొన్ని పెట్రోల్ బంకుల్లో మాత్రమే ఇంధనం లభించడంతో ఆ బంకుల వద్ద వాహనదారులు బారులు తీరుతున్నారు. క్యూలో గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇంధన సరఫరా సమస్యను త్వరగా పరిష్కరించాలని వాహనదారులు కోరుతున్నారు.

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా డీజిల్, పెట్రోల్ కొరతతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మహబూబాబాద్ పట్టణంలో 12 పెట్రోల్ బంక్‌లు ఉండగా ఉదయం నుంచి అన్ని బంక్‌లలో నో స్టాక్ అనే బోర్డులు దర్శనమిస్తున్నాయి. దీంతో లారీలు, ట్రాక్టర్లు, రైతులు, వ్యాపారులు, క్రషర్ మిల్లులు, వరి కోత, మొక్క జొన్న నూర్పిడి యంత్రాల దారులు ఇబ్బందులు పడుతున్నారు. తమ వద్ద నిల్వ చేసుకున్న డీజిల్ అయిపోవడంతో వ్యవసాయ, ఆర్థిక కార్యకలాపాలు ఎక్కడికక్కడే ఆగిపోయాయని తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు

అపోహలకు గురికావద్దు : తెలంగాణలో పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ గ్యాస్ సరఫరాకు నిల్వలు సమృద్ధిగా ఉన్నట్లు తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు ఎటువంటి అపోహలకు గురికావద్దని సూచించారు. రోజుకి 9,574 కిలో లీటర్ల పెట్రోల్, 14,457 కిలో లీటర్ల డీజిల్ మొత్తం 24,000 కిలో లీటర్ల పైగా పెట్రోల్, డీజిల్‌లను బంకుల ద్వారా వాహనదారులకు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే వినియోగదారులకు 2 లక్షల 22 వేలకు పైగా ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్లు డెలివరీ చేస్తున్నట్లు తెలిపారు. పెట్రోల్, డీజిల్ సరఫరా, గ్యాస్ డెలివరీలపై పౌర సరఫరాల శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1967 ను సంప్రదించాలని కోరారు.



## ఎమ్మెల్సీలుగా కోదండరాం, మంత్రి అజారుద్దీన్

# ప్రమాణస్వీకారం

**మొదటి పేజీ తరువాయి...**

ఖర్గే, సోనియాగాంధీకి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. తెలంగాణలో మైనార్టీల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తానని వెల్లడించారు. రాజకీయాలు, జీవితంలో ఎత్తుపల్లాలు వస్తుంటాయన్న అజారుద్దీన్ అన్నింటినీ అధిగమిస్తూ ముందుకు సాగాలని సూచించారు. జూబ్లీహిల్స్‌లో ముస్లింల ఓట్ల కోసమే మంత్రి పదవి ఇచ్చారనేది వాస్తవం కాదన్న ఆయన, సీఎం మొదట్నుంచి మైనార్టీలకు ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి తన మీద పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, ఇప్పుడు తాను కెప్టెన్‌ను కాదని, తమ కెప్టెన్ రేవంత్ రెడ్డి అని స్పష్టం చేశారు. ఇచ్చిన మాటను నెరవేరుస్తాం : పార్టీ ప్లీనరీలో చర్చించాక సమస్య పరిష్కారంపై కార్యాచరణ ప్రకటిస్తామని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ఈ ఎమ్మెల్సీ ఉపయోగపడుతుందని భావిస్తున్నామని, అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని ప్రజలకు హామీ ఇస్తున్నామని చెప్పారు. యూనివర్శిటీల పునరుద్ధరుణ, బీసీ రిజర్వేషన్ల సాధన వంటి అనేక అంశాలపై పని చేస్తూనే ఉన్నామని, తమ పని తాము కొనసాగిస్తూనే ఉన్నామని, ఈ ఎమ్మెల్సీ పదవి అందుకు మరింత ఉపయోగపడుతుందని భావిస్తున్నామని పేర్కొన్నారు. ఇంతకాలం పోరాడినట్లే ప్రజల తరఫున ఇకముందు పోరాడుతామన్నకోదండరాం రాజకీయాల్లో సరళమైన జీవనశైలి చాలా అవసరమని, అది కొనసాగిస్తామని స్పష్టం చేశారు. తమకు ఏ అవకాశం దొరికినా అది ప్రజల కోసం ఉపయోగపడాలని ప్రతిజ్ఞ చేశామని అన్నారు. జయశంకర్‌కు ఇచ్చిన మాటను నెరవేరుస్తామని హామీ ఇస్తున్నామని, అసలైన ఉద్యమకారులను గుర్తించేందుకు ప్రభుత్వం కమిటీ వేస్తామని ప్రకటించిందని, కార్యాచరణ వేగంగా జరగాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని వెల్లడించారు.

## బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల

# ప్రచారానికి తెర




**మొదటి పేజీ తరువాయి...**

చేశాయి. ఈనెల 29న రెండో విడతలో భాగంగా 142 స్థానాలకు పోలింగ్ జరగనుంది. మట్నత్తం 1448 మంది అభ్యర్థులు పోటీ చేస్తుండగా 3కోట్ల 21లక్షల 73వేల మంది ఓటర్లు వారి భవితవ్యాన్ని తేల్చనున్నారు. ఇందులో 1,64,35,627 మంది పురుషులు, 1,57,37,418 మంది మహిళలు, 792 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. ఇందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం 41వేల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. అన్ని కేంద్రాల్లోనూ వెబ్‌క్యాస్టింగ్ సౌకర్యాన్ని కల్పించింది. అటు మొత్తంగా 142 మంది సాధారణ పరిశీలకులు, 95 మంది పోలీసు పరిశీలకులు, 100 మంది వ్యయ పరిశీలకులను నియమించింది. పోలింగ్‌ను ప్రశాంతంగా నిర్వహించేందుకు 2వేల 321 కంపెనీల కేంద్ర బలగాలను మోహరించింది. అత్యధికంగా కోల్‌కతాలో 273 కంపెనీల బలగాలను మోహరించింది. పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించడానికి కెమెరాలతో కూడిన డ్రోన్‌లను కూడా ఉపయోగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

బంగాల్‌లో టీఎంసీ, బీజేపీ, కాంగ్రెస్, సీపీఐ(ఎం) బరిలో ఉండగా, తీవ్ర పోటీ మాత్రం టీఎంసీ- బీజేపీ మధ్య నెలకొంది. సీఎం మమత బెనర్జీ పోటీ చేస్తున్న భవానీపూర్ నియోజకవర్గానికి ఈ దఫాలోనే పోలింగ్ జరగనుంది. ప్రతిపక్ష నేత, బీజేపీ నాయకుడు సువేందు అధికారి అదే స్థానం నుంచి పోటీ చేస్తుండటంతో పోరు హోరాహోరీగా జరిగే అవకాశం ఉంది. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీ అధిర్ రంజన్ చౌధరి 25 ఏళ్ల తర్వాత ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారు. బహరంపూర్ నుంచి ఆయన బరిలోకి దిగారు. ఈ ఎన్నికల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్, బీజేపీ మధ్యే ప్రధాన పోటీ నెలకొంది. ఈ నెల 23న 152 స్థానాలకు జరిగిన తొలి విడత ఎన్నికల్లో రికార్డు స్థాయిలో 93.19 శాతం పోలింగ్ నమోదైంది. వచ్చేనెల 4న ఓట్ల లెక్కింపు జరగనుంది. 2021లో జరిగిన ఎన్నికల్లో బీజేపీకి 77 సీట్లు రాగా, మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) 213 సీట్లతో భారీ విజయాన్ని సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

**టీఎంసీ ఎంపీ దాడి**

బంగాల్ రెండో విడత ఎన్నికల వేళ దక్షిణ ప్రాంతంలో జరిగిన వేర్వేరు హింసాత్మక ఘటనల్లో ఒక ఎవీజ ఎంపీ, మరొక జ×ాఖీ జవాన్‌కు కాల్పుల గాయమైందని ఆరోపణలు వచ్చాయి. హూగ్లీ జిల్లాలో, పార్టీ నాయకుడు అభిషేక్ బెనర్జీ ర్యాలీకి హాజరయ్యేందుకు వెళ్తుండగా, గోఘాట్ వద్ద బీజేపీ కార్యకర్తలు తన వాహనాన్ని ధ్వంసం చేశారని ఆరాంబాగ్ ఎంపీ మితాలి బాగ్ సోమవారం ఆరోపించారు. బీజేపీ కార్యాలయం సమీపంలో తనపై దాడి జరిగిందని, తన వాహనం అద్దాలు పగలడం వల్ల తనకు గాయాలయ్యాయని బాగ్ పేర్కొన్నారు. అనంతరం ఆమెను చికిత్స నిమిత్తం ఆరాంబాగ్ ఆసుపత్రిలో చేరారు.

**డబుల్ రైడింగ్ ఆంక్షల ఉత్తర్వులను సవరించిన కోర్టు**

ఇదిలా ఉండగా, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలను నిర్వహణకు ఎన్నికల సంఘం విధించిన మోటార్‌సైకిల్ రైడింగ్ ఆంక్షలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను కలకత్తా హైకోర్టు డివిజన్ బెంచ్ సవరించింది. పోలింగ్ రోజుకు రెండు రోజుల ముందు నుంచి ఏప్రిల్ 29న పోలింగ్ రోజున ఎలాంటి మోటార్ బైక్ ర్యాలీలు లేదా గుంపులుగా బైకింగ్ చేయడానికి అనుమతి లేదని డివిజన్ బెంచ్ ఆదేశించింది. ఏప్రిల్ 20న జస్టిస్ కృష్ణారావు ఇచ్చిన ఉత్తర్వులకు "గుంపులుగా బైకింగ్ చేయడం" అనే పదాన్ని చేర్చుతూ అంతకుముందు ఉత్తర్వును జస్టిస్ శంపా సర్కార్ అధ్యక్షతన ఉన్న డివిజన్ బెంచ్ సవరించింది. సింగిల్ బెంచ్ ఉత్తర్వులోని మిగిలిన భాగం యథాతథంగా ఉంటుందని ఆదేశించింది.

పోలింగ్ రోజుకు 12 గంటల ముందు ఓటింగ్ ప్రయోజనం, వైద్య అత్యవసర పరిస్థితులు/ కుటుంబ కార్యక్రమాలు లేదా పాఠశాల పిల్లలను దింపడం/ తీసుకురావడం వంటి ఇతర అత్యవసర అవసరాలు మినహా, మోటార్‌సైకిళ్లపై వెనుక కూర్చుని ప్రయాణించడానికి అనుమతి లేదని జస్టిస్ రావు ఆదేశించారు. నిత్యావసర సేవల చేసేవారు, సరైన గుర్తింపు కార్డుతో కార్యాలయాలకు వెళ్లే వారికి కూడా కోర్టు మినహాయింపు ఇచ్చింది.

# రాజేంద్రనగర్‌లో వాడవాడలా ఎగిరిన గులాబీ జెండా

### ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 27(ప్రభాత ఉదయం)**





రాజేంద్రనగర్ సర్కిల్ వ్యాప్తంగా బీఆర్ఎస్ జెండా పండుగ వాడవాడలా పండుగలా కొనసాగింది.తెలంగాణ రాష్ట్రమే లక్ష్యంగా ఉద్యమ సంస్థగా ఆవిర్భవించిన బీఆర్ఎస్ పార్టీ లక్ష్యాన్ని సాధించి,రాష్ట్రం పురోగతి సాధించిన గులాబీ జెండా 25వసంతాలు పూర్తిచేసుకుని 26వసంతంలోకి అడుపెట్టింది.తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుంది.రాజేంద్రనగర్ సర్కిల్ వ్యాప్తంగా భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.పార్టీ శ్రేణులు గులాబీ జెండాలు ఎగరవేసి స్వీట్లు పంచి పెట్టి సంబురాలు జరుపుకున్నారు. జైతెలంగాణ, జైకేసీఆర్ నినాదాలతో హోరెత్తించారు.


**గగన్ పహాడ్ చౌరస్తాలో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు..**

గగన్ పహాడ్ చౌరస్తాలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి,ఎర్రోళ్ల యాదయ్య,బీఆర్ఎస్ పార్టీ నాయకులు జెండాలను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఉద్యమ నాయకుడు,తెలంగాణ సాధన రథసారథి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో పాటు, గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో సబ్బండవర్గాల అభివృద్ధి కోసం కేసీఆర్ కృషి చేశారని అన్నారు. తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ సర్కార్ అధికారంలోకి రానుందని తెలిపారు.ప్రభుత్వ వైఫల్యాలను ఎండ కట్టాలని ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణ అస్తిత్వానికి బీఆర్ఎస్ పార్టీ దిక్సూచి అని అన్నారు.నాలుగున్న కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చడమే ధ్యేయంగా కేసీఆర్ తన పార్టీని స్థాపించారని తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీ నేతృత్వంలో గులాబీ జెండా ద్వారానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధ్యమని నమ్మిన కేసీఆర్ తన ప్రాణాలను పణంగా పెట్టిన త్యాగశీలి అని కొనియాడారు.బీఆర్ఎస్ 14ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితంగా స్వరాష్ట్రం సిద్ధించిందని చెప్పారు.అనంతరం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల పాలనలో బంగారు తెలంగాణే లక్ష్యంగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలిపారు.ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందని, కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అన్ని వర్గాల ప్రజలను మభ్యపెట్టిందని దుయ్యబట్టారు.

మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యేందుకు బీఆర్ఎస్ శ్రేణులంతా కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఎవరెన్ని కుట్రలు చేసినా వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే నని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ గలమెత్తి ప్రజల ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఏర్పడిందన్నారు.ఈ కార్యక్రమంలో దుర్గేష్,నాగేష్,హనుమాన్,ఏ.రవి,విజయ్,వెంకటేష్ గౌడ్,రాజిరెడ్డి,మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




జోనల్ కమిషనర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పి శ్రీధర్, పి జనార్ధన్

## నూతన జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 27 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన సోలిపేట శ్రీనివాస్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్యాల శ్రీధర్, పంబాల జనార్ధన్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... అధికారులు ప్రజలకు మరింత చేరువగా పనిచేస్తూ సమస్యలు పరిష్కరించాలని సూచించారు.




రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన సోలిపేట శ్రీనివాస్ రెడ్డికి పుష్పగుచ్చం అందజేస్తున్న అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి, రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి సురేందర్ రెడ్డి,

## ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తాం

### జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 27 (ప్రభాత ఉదయం)**

అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడానికి బాధ్యతాయుతంగా పనిచేయాలని రాజేంద్రనగర్ జోనల్ నూతన కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి సూచించారు. సోమవారం బండ్లగూడలోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆయా సర్కిల్లో డిప్యూటీ కమిషనర్లు, ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాల అధికారులతో వివిధ సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... పట్టణ ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించేందుకు పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరంగా చేపట్టి రోడ్లు శుభ్రంగా ఉండే విధంగా పనిచేయాలని సూచించారు. విద్యుత్ దీపాల నిర్వహణ, రోడ్ల మరమ్మత్తులు, అభివృద్ధి కార్యక్రమాలకు పై ఎప్పటికప్పుడు అంచనాలు రూపొందించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని డిప్యూటీ కమిషనర్లు బి సురేందర్ రెడ్డి, మల్లారెడ్డి లో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తోకల శ్రీనివాస్‌రెడ్డి

**రాజేంద్రనగర్,ఏప్రిల్27(ప్రభాత ఉదయం)**




భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం రామచందర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని శంషాబాద్ ఎయిర్ పోర్టులో తోకల శ్రీనివాస్ రెడ్డి భారీ ర్యాలీతో పార్టీ నాయకులు,కార్యకర్తలతో చేరుకొని రామచందర్‌రావుకు ఘన స్వాగతం పలికారు.అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు.ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..రామచందర్ రావు సారథ్యంలో రాబోయే ఎన్నికల్లో బీజేపీ పార్టీ భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమన్నారు.ఈ మేరకు ప్రతి ఒక కార్యకర్త,నాయకుడు కృషి చేయడం జరుగుతుందన్నారు.రామచందర్ రావు ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.


## సెల్ఫ్ ఎన్యూమరేషన్ ను ప్రతి ఒక్కరూ చేయాలి

### రాజేంద్రనగర్ జోన్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్,ఏప్రిల్27(ప్రభాత ఉదయం)**



జనగణన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాజేంద్రనగర్ జోన్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి సూచించారు.అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియ ద్వారా ప్రజలు తమ ఇంటి వివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు.ఈ మేరకు అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన వివరించారు.రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో సోమవారం జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియలో తన వివరాలు నమోదు చేసుకున్నారు.అనంతరం జోనల్ ఉద్యోగులకు ప్రకీయను ప్రారంభించారు.ఈ సందర్బంగా జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..ప్రజలు https://se.census.gov.in పోర్టల్‌లోకి వెళ్లి ఇంటి పెద్ద పేరు,మొబైల్ నంబర్ నమోదు చేసి ఓటీపీ ద్వారా లాగిన్ అవ్వాలన్నారు.అనంతరం జిల్లా,పిన్ కోడ్,గ్రామం,పట్టణం వంటి వివరాలను నమోదు చేసి,మ్యాప్‌లో తమ ఇంటి లొకేషన్‌ను గుర్తించి పోర్టల్‌లో ఎన్ అడిగిన ప్రశ్నలకు సరైన సమాచారాన్ని పూర్తి చేసిన తరువాత ఫైనల్ సబ్ మిట్ చేయాలన్నారు.ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే హెచ్ అక్షరంతో ప్రారంభమయ్యే 11 అంకెల ఎస్‌ఈ ఐడీ జనరేట్ అవుతుందన్నారు.గణన సిబ్బంది ఇంటికి వచ్చినప్పుడు ఈ ఎస్‌ఈ ఐడీ చూపించడం ద్వారా గణన ప్రక్రియ సులభతరం అవుతుందన్నారు.ఈ విధానంతో సమయాన్ని ఆదా చేయడమే కాకుండా ఖచ్చితమైన సమాచార సేకరణకు ఉపయోగపడుతుందన్నారు. ప్రజలు,రాజకీయ నాయకులు, ప్రముఖులు,సామాజిక సంస్థలు,అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇతరులను ప్రోత్సహించలని కోరారు.





## ఉప్పరపల్లిలో ఘనంగా హిందూ సమ్మేళనం

### భారీగా తరలివచ్చిన హైందవ భక్తులు

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 27 (ప్రభాత ఉదయం)**

అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని ఉప్పరపల్లిలో సోమవారం హిందూ సమ్మేళనం ఘనంగా జరిగింది.ఉప్పరపల్లిలో కన్నులపండువగా హిందూ మహాసమ్మేళనం' – ఆధ్యాత్మిక చైతన్యంతో ఉప్పొంగిన జనవాహినిఉప్పరపల్లి (రాజేంద్రనగర్): హిందూ ధర్మ పరిరక్షణ, సాంస్కృతిక ఐక్యతే లక్ష్యంగా ఉప్పరపల్లిలోని హైందవ నగర్ వేదికగా నిర్వహించిన 'భవ్య హిందూ మహాసమ్మేళనం' అత్యంత వైభవంగా, విజయవంతంగా ముగిసింది. ఆదివారం సాయంత్రం జరిగిన ఈ సభకు భారీ సంఖ్యలో భక్తులు, హిందూ బంధువులు తరలివచ్చి ఆధ్యాత్మిక చైతన్యాన్ని చాటారు.ముఖ్య అతిథుల ప్రసంగాలు – ధర్మ ప్రబోధం: ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖుల ప్రసంగాలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి: డా. గరికపాటి నరసింహరావు (మహా సహస్రావధాని)పద్మశ్రీ పురస్కార గ్రహీత) మాట్లాడుతూ...ధర్మం అంటే కేవలం పూజలు మాత్రమే కాదని, అది జీవన విధానమని పేర్కొన్నారు. హిందూ సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందని ఆయన పిలుపునిచ్చారు.శ్రీ కొరిగింజ రాంచంద్రయ్య ఆర్ఎస్ఎస్ వనవాసి కళ్యాణ ఆశ్రమ్ విద్యా ప్రముఖ్, మన మూలాలను, గ్రామీణ కళలను, సాంప్రదాయాలను గౌరవించినప్పుడే సమాజం సుభిక్షంగా ఉంటుందని వివరించారు. ఆర్ఎస్ఎస్ భాగ్యనగర్ విభాగం కావ్య వాహిక గోవర్ధన్ పసన లక్ష్మి మాట్లాడుతూ... మహిళా చైతన్యం గురించి ప్రసంగిస్తూ, ప్రతి ఇల్లు ఒక ధర్మ పాఠశాల కావాలని, పిల్లలకు చిన్నతనం నుంచే భారతీయ సంస్కృతిని అలవాటు చేయాలని ఉద్బోధించారు.

**విజయానికి కారకులు:**

ఈ మహాసభ విజయవంతం కావడంలో ఉప్పరపల్లి గ్రామస్తుల ఐక్యత స్పష్టంగా కనిపించింది. ముఖ్యంగా:

1. మహిళా శక్తి: భారీ సంఖ్యలో తరలివచ్చిన మహిళలు తమ సాంప్రదాయ వేషధారణతో సభకు శోభను తెచ్చారు.
2. యువత అంకితభావం: వందలాది మంది యువకులు వాలంటీర్లుగా మారి క్రమశిక్షణతో సభను నడిపించారు.నిర్వాహకుల కృషి: నిర్వాహక కమిటీ సభ్యులు అహర్నిశలు శ్రమించి చేసిన ఏర్పాట్లు ప్రతి ఒక్కరి ప్రశంసలు అందుకున్నాయి.

**కృతజ్ఞతా పూర్వక ముగింపు:**


అతిథులకు సాంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికి, సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. "హిందూ ఐక్యతే మా బలం. ఇలాంటి సభలు సమాజంలో సామరస్యాన్ని, ధర్మ చైతన్యాన్ని మరింత బలపరుస్తాయి" అని పేర్కొన్నారు. విచ్చేసిన ప్రతి ఒక్కరికి, సహకరించిన పోలీసు మున్సిపల్ సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఎమ్మెల్సీ రహమత్ అలీ బేగ్ కూతురు వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 27(ప్రభాత ఉదయం)**

ఎంఐఎం పార్టీ శాసనమండలి సభ్యులు రహమత్ అలీ బేక్ కూతురు వివాహ వేడుకలు రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అరంగర్ చౌరస్తాలో గల మెట్రో ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకల్లో గ్రేటర్ కమిషనర్ ఆర్ వి కర్ణన్, అడిషనల్ కమిషనర్ రవి కిరణ్, రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ముంతాజ్ ఖాన్, మాజీ కౌన్సిలర్ మహమ్మద్ షరీఫ్, ఎంఐఎం నాయకులు బాబర్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



## రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిల్లో ఘనంగా టిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







### రాజేంద్రనగర్, హైదర్ గూడ, కాటేదాన్, మైలార్ దేవుపల్లి డివిజన్లో పార్టీ జెండా ఎగరవేసిన బి.ఆర్.ఎస్ నాయకులు

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 27 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిల్ పరిధిలలో భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. హైదర్గూడ డివిజన్ పరిధిలో డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు చెట్టి గారి నరేందర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సీనియర్ నాయకులు కొలను సుభాష్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఎగరవేశారు. రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలో సీనియర్ పార్టీ నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి పార్టీ జెండాను ఎగరవేశారు. కాటేదాన్ డివిజన్లో డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ పార్టీ జెండాను ఎగరవేశారు. మైలార్దేవ్పల్లి డివిజన్లో పార్టీ డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీనియర్ నాయకులు డి రమేష్ పార్టీ జెండాను ఎగరవేసి ప్రసంగించారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధి కాటేదాన్ డివిజన్లో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆదేశాలతో డివిజన్లోని పలు బస్తీలలో బిఆర్ఎస్ పార్టీ 26 వ ఆవిర్భావ దినోత్సవ రజతోత్సవ కార్యక్రమంలో పార్టీ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డివిజన్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ , చెట్టిగారి నరేందర్ రావు, పో రెడ్డి ధర్మారెడ్డి, గుమ్మడి కుమార్ లు మాట్లాడుతూ...తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక.. మన గులాబీ జెండా!

అలుపెరగని పోరాటంతో రాష్ట్రాన్ని తెచ్చిన జెండా..

అభివృద్ధిలో తెలంగాణను అగ్రగామిగా నిలిచిందన్నారు. బీఆర్ఎస్ కుటుంబ సభ్యులకు, ప్రజలకు భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ తల్లి విముక్తికై నెత్తురు మరిగి తన ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ పదవులను గడ్డి పోచల్లా త్యాగం చేసి..సరిగ్గా 26 ఏండ్ల కింద ఇదే రోజున గులాబీ జెండా చేతబట్టి పార్టీ పెట్టిన రోజు జలదృశ్యం నుండి సుజల దృశ్యం వరకు బీఆర్ఎస్ ప్రయాణం అద్వితీయం.. ఆదరణీయం అని అన్నారు.అదేవిధంగా గత పాలకుల 60 ఏళ్ల పాలనలో వలసల తెలంగాణ ఆత్మహత్యల వలన స్వరాష్ట్ర సాధన కొరకు గులాబీ పార్టీ ఆవిర్భావం 14 ఏళ్ల సుదీర్ఘ పోరాటం ఫలితంగా రాష్ట్ర ఏర్పాటు అయినది అని అన్నారు.అభివృద్ధి పునర్నిర్మాణ బాధ్యతల్లో గులాబీ పార్టీ..

వ్యవసాయం,పరిశ్రమలు పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనలో, శాంతి భద్రతలలో, జిఎస్డీపిలో, పచ్చదనంలో, భూగర్భ జలాల పెరుగుదలలో, సంక్షేమంలో.. దేశానికి రోల్ మోడల్ గా తెలంగాణని నిలిపింది గులాబీ పార్టీ అని కొనియాడారు.అదేవిధముగా మాయమాటలకి మోసపోయిన తెలంగాణ సమాజానికి అండగా ప్రతిపక్షంగా జనం పక్షంగా నిరంతర పోరాటం సాగిస్తున్న పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ అని అన్నారు తెలంగాణ ఆత్మగౌరవ బావుటా గులాబీ జెండా..

మాది తెలంగాణ అనే ఐడెంటిటీని ప్రపంచ వ్యాప్తంగా సగర్వంగా చెప్పుకునేలా చేసిన కారణజన్ముని కేసీఆర్ స్థాపించిన గులాబీ పార్టీ అని జై తెలంగాణ, జై కేసీఆర్, జై సబితమ్మ, జై కార్తీక్ రెడ్డి అన్న నినాదంతో వారి ముగింపు సందేశం లో మరొకసారి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో కట్టెద్వాన్ నాయకులు మైసి రెడ్డి రాము యాదవ్ కొంపల్లి జగదీష్ బాల్ రాజ్ యాదవ్ వెంకటరమణ ప్రవీణ్ భాస్కర్ మహమ్మద్ సలీం రాజు సునీల్ రామకృష్ణ నవీన్ సింహాద్రీ నాని రాకేష్ యాదవ్ శశి కుమార్ శ్రీకాంత్ యాదవ్ మహేందర్ శేఖర్ కణేకల్ రెడ్డి రాంరెడ్డి ప్రదీప్ మల్లేష్ శ్రీకాంత్ రెడ్డి రవి సింహ చలం కార్తీక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పటాన్ చెరు నియోజకవర్గ వర్గ పరిధిలో ఘనంగా

# బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### మున్సిపల్ డివిజన్, మండల కేంద్రం, గ్రామ గ్రామాన జెండా ఆవిష్కరణలు







**పటాన్ చెరు ఏప్రిల్ 27 (ప్రభాత ఉదయం):**

బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి మున్సిపల్ డివిజన్, మండల కేంద్రంతో పాటు గ్రామ గ్రామాన ఆ పార్టీ నేతలు జెండా ఆవిష్కరణలు చేపట్టారు ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు సత్యనారాయణ , బి.ఆర్.ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. పటాన్చెరు నియోజకవర్గం బిఆర్ఎస్ కోఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి , పటాన్చెరువు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్,మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య , గడిల శ్రీకాంత్ గౌడ్, గూడెం మధుసూదన్ రెడ్డి లు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ అంటే కేవలం ఒక రాజకీయ పార్టీ కాదని బిఆర్ఎస్ అంటే పరాయి పాలకుల చేతుల్లో మన భాష మన యాస, మన నీళ్లు, మన నిధులు అన్యాయం అవుతున్న వేళ విముక్తి కోసం ఉవ్వెత్తున ఎగిసిన ఒక విప్లవం అని అన్నారు.రాష్ట్ర ప్రజలకు ఇంత అన్యాయం జరుగుతుంటే ఈ ప్రాణం ఉన్న ఒకటే పోయినా ఒకటే అని విప్లవ స్ఫూర్తితో తెగించి, ఆమరణ నిరాహార దీక్షతో దాదాపు చావును ముద్దాడి ఢిల్లీ పెద్దల గుండెల్లో సింహ స్వప్నమై ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఘనుడు, తెలంగాణ జాతిపిత కేసీఆర్ అని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీకి సాధ్యం కాదని అనుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన లెగసీ ఉందని, అందుకొరకు రాష్ట్ర ప్రజలను ఏకం చేసి సకలజనుల సమ్మె, పెన్ డౌన్, మిలియన్ మార్చ్ లాంటి దేశంలోనే కనీవినీ ఎరగని రీతిలో ప్రజలతో కలిసి ఉద్యమాలు చేసిన నిబద్ధత కలిగిన ఏకైక పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ అని ఉద్ఘటించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్ పటాన్చెరు బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ నాగరాజ్ యాదవ్, బండ్లగూడ అధ్యక్షులు భరత్ కుమార్, ,నర్ర బిక్షపతి,పృథ్వీ రాజ్ , కల్వగడ్డ రాజ్ కుమార్,పరమేష్ యాదవ్, బిఆర్ఎస్ మహిళా కార్యకర్తలు, కార్యకర్తలు సీనియర్ నాయకులు, పెద్దలు, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మే తెలంగాణకు తల్లి

### రజకులు రాయితీల కోసమో, సబ్సిడీల కోసమో కాదు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కోసం పోరాడాలి.. చాకలి ఐలమ్మ పోరాట వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని హక్కులు, అభ్యున్నతి కోసం ముందుకు సాగాలి.

### ఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (ప్రభాత ఉదయం):**



మాట్లాడుతున్న రాగళ్ళ ఉపేందర్

వీరనారి చాకలి ఐలమ్మే తెలంగాణకు తల్లిఅని, రజకులు రాయితీల కోసమో, సబ్సిడీల కోసమో పరితపించడం కాదు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కోసం పోరాడాలని, చాకలి ఐలమ్మ పోరాట వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని రజకులు వారి హక్కులు, అభ్యున్నతి కోసం ముందుకు సాగాలని ఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ పిలపునిచ్చారు.సోమవారం తెలంగాణ రజక రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలోని స్థానిక వైస్సాస్సార్ భవన్ నందు రజకుల హక్కులు, అభ్యున్నతి కోసం అలాగే ఇటీవలే గెలిచిన రజక కౌన్సిలర్లు, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ ల ఆత్మీయ అభినందన సభ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ పాల్గొని మాట్లాడుతూ రజకులు లేని గ్రామాలు చాలా తక్కువ ఐనా వీరు సామాజికంగా, ఆర్థికంగా, ఉద్యోగపరంగా, రాజకీయంగా వెనుకబడే ఉన్నారు కాబట్టి అన్ని రంగాల్లో రజకుల ప్రాతినిధ్యం పెరగాలని దానికోసం రజకులు చైతన్యం కావాలని, తమ జాతిని మేల్కొల్పి సంఘటిత పరచాలని,. హక్కుల కోసం, రాజకీయ అధికారం కోసం, సామాజిక ఆర్థిక అభ్యున్నతి కోసం ఐక్యంగా పోరాటం కొనసాగించాలి తప్ప మరో మార్గం లేదని "పోరాటమే" మన జాతులను విముక్తి చేస్తుందని అన్నారు.రజక సోదరులు చరిత్ర తెలుసుకోవాలని మీకోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మేము పలు సందర్భాల్లో మీకు అండగా నిలబడ్డాం.. పోరాటం చేశామన్నారు.రజకుల హక్కులు కోసం "చాకిరేవు" అనే పోరాటాన్ని ఎమ్మార్పీఎస్ ఉద్యమ స్ఫూర్తితోనే కొనసాగించిందని. ఈనాడే కాదు అనాటి చాకిరేవుకి అండగా ఉన్నామన్నారు.ఆనాడు పట్టుచీరలు, బంగారు నగలు, కిరీటాలు పెట్టుకున్న దొరసాని రూపంలో ఉన్న తల్లిని తెలంగాణ తల్లి అని ప్రచారం చేస్తుంటే, దొరసాని తెలంగాణకు ఎప్పుడూ తల్లికాదు దొరలను గడీల నుంచి ఉరికించిన వీరనారి చాకలి ఐలమ్మే" మాకు "తెలంగాణకు తల్లి" అని ప్రకటించమన్నారు.ఇలా మీకోసం మాదిగలుగా, ఎమ్మార్పీఎస్ నేతలుగా మా వంతు కృషిని అందించాం, మీ హక్కులు, అభ్యున్నతి కోసం కూడా మావంతు సహకారాన్ని అందిస్తామన్నారు.ఎందుకంటే పీడిత వర్గాలు అభివృద్ధి చెందాలి..అణగారిన వర్గాల ఐక్యతకు బాటలు పడాలని,వారు స్వతంత్రమైన, పాలకులను శాసించే శక్తిగా ఎదగాలి.. అందుకోసం మా వాయిస్ ను వినిపిస్తూనే ఉంటామన్నారు.





## రాయసముద్రం చెరువును పరిశీలించిన కమీషనర్ శ్రీజన

**పటాన్ చెరు, ఏప్రిల్ 27 (ప్రభాత ఉదయం):**

రాయసముద్రం చెరువు అభివృద్ధి కోసం నివేదిక తయారు చేయాలని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజన ఆదేశించారు.సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అమీన్‌పూర్ సర్కిల్‌లో, స్పెషల్ సానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా అమీన్ పూర్ సర్కిల్ , రామచంద్రపురం డివిజన్ లో కమిషనర్ శ్రీజన పర్యటించారు. మాజీ కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్, కాలనీ వాసులతో కలిసి రాయసముద్రం చెరువును పరిశీలించి, చెరువుని అభివృద్ధి చేయుటకు ఇరిగేషన్, బిహెచ్ఇఎల్ తో సంయుక్తంగా ప్రణాళిక సిద్ధం చెయ్యమని ఆదేశించారు. కాకతీయ నగర్ లో గల థీమ్ పార్క్ లో నీటిపారుదల శాఖ తో సమావేశం ఏర్పాటు చేసి కాలనీలో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు, అలాగే సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 76 వార్డులలో ప్రతివారం కాలనీలోని సమస్యలను తెలుసుకునేందుకు సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ బి ప్రదీప్ కుమార్, డి ఈ వెంకటరమణ, ఏసీపి పవన్, ఏఈ శివ,సునీల్ సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.




## ఘనంగా సెయింట్ ఆంథోనీ హైస్కూల్‌లో 29వ వార్షికోత్సవ వేడుకలు

### ముఖ్య అతిథిగా చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి

**కూకట్‌పల్లి, ఏప్రిల్ 27 (ప్రభాత ఉదయం)**

శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ పరిధిలో ఆదివారం సెయింట్ ఆంథోనీ హైస్కూల్ 29వ వార్షికోత్సవ వేడుకలు అద్భుతంగా, ఉత్సాహభరితంగా జరిగాయి. పాఠశాల ప్రాంగణం విద్యార్థుల కళా ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిగా మారింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఆయన ప్రసంగంలో విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ జీవన్ సూర్య, హెడ్మాస్టర్ దియానా జీవన్ సమన్వయంతో నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ప్రముఖుల్లో న్యూ జీనియస్ హైస్కూల్ కరస్పాండెంట్ మోహన లక్ష్మీ రెడ్డి, సంజయ్ గాంధీ, కాలనీ అధ్యక్షుడు నారాయణ, డాకురి అక్కిరెడ్డి ఉండగా, వారిని శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థుల ప్రతిభ, పాఠశాల కృషి కలిసి ఒక అందమైన వేడుకగా నిలిచిన ఈ వార్షికోత్సవం అందరినీ ఆకట్టుకుంది.




## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (ప్రభాత ఉదయం)**

సోమవారం జిల్లా పోలీసు కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో బాధితుల సమస్యల దిశగా, ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువాయే దిశగా పనిచేయాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి 13 ఫిర్యాదులు స్వీకరించడశీ జరిగింది. ఫిర్యాదులలో భూవివాదాలకు సంబంధించి - 06, గొడవలకు సంబంధించి -02, డబ్బులు తీసుకుని తిరిగి ఇవ్వకపోవడం కు సంబంధించి -02, భార్యాభర్తల గొడవలకు సంబంధించి - 02, ఇతర అంశాలకు సంబంధించి -01 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.





## రాజేంద్రనగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అక్షయపాత్ర..

**శంషాబాద్,ఏప్రిల్27(ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'అక్షయపాత్ర-పిడికెడు బియ్యం దాన కార్యక్రమం' ఉత్సాహంగా,సామూహిక భాగస్వామ్యంతో లాంఛనంగా ప్రారంభమైంది.పంచుకునే స్ఫూర్తి,సామాజిక బాధ్యతను ప్రతిబింబిస్తూ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ బియ్యం దానం చేసి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థులలో మానవతా విలువలను ప్రోత్సహిస్తున్నందుకు సంస్థను ప్రశంసించారు.సామూహిక విరాళాల ద్వారా నిరుపేదలకు సహాయం చేసే లక్ష్యంతో ఇంతటి అర్థవంతమైన కార్యక్రమాన్ని ప్రారంభించినందుకు,ఆమె దార్శనిక నాయకత్వానికి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.హిమబిందును కూడా ఎమ్మెల్యే అభినందించారు.




గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన టైక్వాండో విద్యార్థులు

## గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన అబ్బాస్ టైక్వాండో విద్యార్థులు

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (ప్రభాత ఉదయం):**

జనగామ జిల్లాకు చెందిన అబ్బాస్ టైక్వాండో విద్యార్థులు టీం హైదరాబాద్ లో నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లో ప్రదర్శన చేసి గిన్నిస్ లో చోటు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా మాస్టర్ అబ్బాస్ మాట్లాడుతూ జనగామ జిల్లాలో ఇప్పటికి ఎన్నో రికార్డ్స్ చేసాము ఇప్పుడు నేను చేయడం కాకుండా నా స్టూడెంట్స్ 15 మంది విద్యార్థులు కూడా గిన్నిస్ వరల్డ్ రికార్డులో పార్టిసిపేషన్ చేసి రికార్డ్ సర్టిఫికెట్ సాధించుకున్నందుకు నాకు సంతోషంగా, గర్వకారణంగా ఉందని, జనగామ జిల్లాలో పుట్టినందుకు, జిల్లాకి మంచి పేరు తెచ్చినందుకు మాకు సంతోషంగా ఉందని మాకు సపోర్ట్ చేస్తున్న మా యొక్క మిత్రులకు, పత్రికేయులకు, పెద్దలు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లో ప్రదర్శనలో మాస్టర్ ఎండి అబ్బాస్, అబ్రార్ అన్సర్, మెరుగు క్రాంతి, సిహెచ్ అనూష, బానోతు రుద్ర, గుల్ల ఉదయ్ చరణ్, ఫర్హానా, మనహ ఉల్ జియా, మహెక్ ఉల్ జియా, కందుల నందిని, బశేటి వై విజ్ఞ, పిడుగు మనీష్, కొప్పుల దేవాన్ష్, పంగ సుప్రియ, జి కళ్యాణ్, తదితరులు, పాల్గొని రికార్డ్ సర్టిఫికెట్ సాధించుకున్నారు.



రైతులతో మాట్లాపుతున్న జిల్లా కలెక్టర్

## వేగవంతంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ

### నిరంతర పర్యవేక్షణ అవసరం

### టోకెన్ పద్ధతిని పాటించాలి

### కేంద్రాలలో మౌలిక వసతులు ఉండాలి..

### వేసవి జాగ్రత్త లు తీసుకోండి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (ప్రభాత ఉదయం):**

జిల్లా లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ టోకెన్ పద్ధతి ప్రకారంగా జరగాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కేంద్ర నిర్వాహకులను, వ్యవసాయ, సివిల్ సప్లై అధికారులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు పెంబర్తి లో ఏర్పాటు చేసిన ఐకేపీ, పాక్స్ కి సంబందించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం కలెక్టర్ ఆకస్మికం గా సందర్శించారు ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం కొనుగోలు వివరాలు, అందుబాటులో ఉన్న టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలింపు తదితర వివరాలను నిర్వాహకులని అడిగి తెలుసుకున్నారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేందుకు మూడు దశల్లో టోకెన్ పద్ధతి ని పెట్టడం జరిగిందని.. దీనిని ఆయా శాఖల అధికారులు తూ. చ తప్పకుండ పాటించాలని తద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తేమ శాతం వచ్చిన ధాన్యం వేగం గా కొనుగోలు అవ్వడం జరుగుతుందన్నారు.కొనుగోలు ప్రక్రియ పూర్తి కాగానే వెంటనే ట్యాగ్ చేసిన మిల్లులకు ధాన్యం బస్తాలను తరలించాలన్నారు.రవాణా పరంగా కూడా ఎలాంటి ఆలస్యం లేకుండా తగు లారీలను నిర్వాహకులు కేంద్రాలకు సరైన సమయం లో వచ్చేలా పర్యవేక్షణ చేయాలనీ కలెక్టర్ సూచించారు వేసవి ఎండల నేపథ్యంలో.. రైతులు తగు జాగ్రత్త లు తీసుకోవాలని ఇచ్చిన టోకెన్ ల ఆధారంగా కేంద్రాలకు రావాలన్నారు అలాగే కేంద్రాలలో తాగు నీరు, నీడ తదితర మౌలిక వసతులు ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

## గద్వాల మార్కెట్ యార్డులో మొక్కజొన్న రైతుల

# కష్టాలు చూస్తుంటే కడుపు తరుక్కుపోతోంది

**పాలమూరు ఎంపీ డీకే అరుణ**

**గద్వాల మార్కెట్ యార్డును ఆకస్మికంగా సందర్శించిన ఎంపీ.**

**ప్రభుత్వానికి సోయి లేదు, రైతులకు ముందుచూపు లేదు.**

**వెంటనే మల్దకల్, గట్టు మండలాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి**

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (ప్రభాత ఉదయం)**



జోగులాంబ గద్వాల జిల్లాలోని మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు పాలమూరు ఎంపీ డీకే అరుణ సోమవారం గద్వాల మార్కెట్ యార్డును ఆకస్మికంగా సందర్శించారు. మార్కెట్ యార్డులో రోజుల తరబడి పడిగాపులు కాస్తున్న రైతులతో ఆమె నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మార్క్‌ఫెడ్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, వెంటనే అదనపు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరారు. ముఖ్యంగా మల్దకల్, గట్టు మండలాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, ఎకరాకు 25 క్వింటాళ్ల పరిమితిని తొలగించి రైతుల వద్ద ఉన్న పూర్తి స్థాయి మొక్కజొన్నను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల కనీస అవగాహన గానీ, ముందుచూపు గానీ లేదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జిల్లాలో సుమారు 2.70 లక్షల క్వింటాళ్ల మొక్కజొన్న పంట పండినట్లు అధికారుల వద్ద ముందస్తు సమాచారం ఉన్నా, కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడంలో తీవ్ర జాప్యం చేశారని మండిపడ్డారు. మద్దతు ధర (మీరా) ₹2,400 ఉన్నప్పటికీ, ప్రభుత్వ కేంద్రాలు సరిగ్గా నడవకపోవడంతో రైతులు బయట తక్కువ ధరకు అమ్ముకొని క్వింటాల్‌కు ₹700 నుండి ₹800 వరకు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డులో సంచులు, హమాలీలు, లారీలు లేవని అధికారులు చెప్పడం హాస్యాస్పదమని, రైతులు 15 రోజుల పాటు పంటకు కాపలా కాయడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. ఎండలు మండిపోతున్నా మార్కెట్ యార్డులో రైతులకు త్రాగునీటి సౌకర్యం కూడా కల్పించకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా కోశాధికారి మిర్జాపురం రామచంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కేకే రెడ్డి, నాయకులు కృష్ణం రాజు, మురళీధర్ రెడ్డి, రజక నరసింహ, రఘు గౌడ్, బెల్లం నరసింహ, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో స్వీకరించిన వినతుల సమస్యలు సత్వరమే అధికారులు పరిష్కరించాలి

**కలెక్టర్ నారాయణరెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (ప్రభాత ఉదయం)**




సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (65) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ--21, ఇతర శాఖలు -44 , మొత్తం 65 దరఖస్తులు అందాయి. అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ జనాభా గణన-2027 కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యం లో జిల్లాలోని ప్రతి ఒక్కరు స్వీయ గణనలో పాల్గొని వారి యొక్క వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. స్వీయ గణన ఆన్ లైన్ పోర్టల్ (ంవ.షవఅంబం.ౡశీజ.ఱఅ) వెబ్ సైట్ ను సందర్శించి సెల్ఫ్ డిక్లరేషన్ ఐడి పొందాలని, ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు జరిగే గణన లో గుర్తించబడిన ఉద్యోగులు సర్వే నిమిత్తం ఇంటికి వచ్చినపుడు మీ ఐడి వివరాలు తెలియపరచాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా సెన్సస్ ఇంచార్జి అధికారి శిరీష పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి ( రెవెన్యూ), కిరణ్మయి (లోకల్ బాడీస్) జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మే 11న మెగా జాబ్ మేళా

**కలెక్టర్ నారాయణరెడ్డి.. నిరుద్యోగ యువత జాబ్ చేసుకోవాలి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (ప్రభాత ఉదయం)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 11వ మే 2026 నాడు రంగారెడ్డి జిల్లాలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుంది అనీ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో జిల్లాలోని ప్రముఖ పరిశ్రమలు. ఐటి కంపెనీలు మరియు ఇతర సేవా రంగ సంస్థలు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేసుకుంటారు. కావున అర్హులైన నిరుద్యోగ యువతీ యువకులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసికొని https:// satg.telangana. gov.in/ prajapalana weblink లో తమ వివరాలు నమోదు చేసుకోవలసిందిగా సూచించారు.

## పదేళ్ల పాలనలో అన్ని వర్గాల సంక్షేమం..

**బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి**

**ఉప్పరపల్లిలో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు..**

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 27(ప్రభాత ఉదయం)**



గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాయని,రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకెళ్లిందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావాన్ని పురస్కరించుకొని సోమవారం ఉప్పరపల్లిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు కార్యకర్తలు జై కేసీఆర్,జై కేటీఆర్,జై తెలంగాణ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పోరెడ్డి ధర్మారెడ్డి బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నాలుగున్న కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చడమే ధ్యేయంగా కేసీఆర్ తన పార్టీని స్థాపించారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నేతృత్వంలో గులాబీ జెండా ద్వారానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధ్యమని నమ్మిన కేసీఆర్ తన ప్రాణాలను పణంగా పెట్టిన త్యాగశీలి అని కొనియాడారు. బీఆర్ఎస్ 14ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితంగా స్వరాష్ట్రం సిద్ధించిందని చెప్పారు. అనంతరం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల పాలనలో బంగారు తెలంగాణే లక్ష్యంగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలిపారు. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందని,కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అన్ని వర్గాల ప్రజలను మభ్యపెట్టిందని దుయ్యబట్టారు. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యేందుకు బీఆర్ఎస్ శ్రేణులంతా కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఎవరెన్ని కుట్రలు చేసినా వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నవీన్ కుమార్,గిరిబాబు,ఉదయ్ కిరణ్ రెడ్డి, రాముయాదవ్,ఉమారెడ్డి,సందీప్ రెడ్డి, ప్రకాష్ గౌడ్,కృష్ణారావు, సంతోష్,యాదగిరి సందీప్ గౌడ్,అనుదీప్ రెడ్డి,ఆశ్వక్, సారంగాపాని,మనోజ్,మహమ్మద్ నజీర్, మహమ్మద్ అలీ,తదితర నాయకులు పాల్గొన్నారు.



సీఎం కు పాలాభిషేకం చేస్తున్న ఆర్టిసి ఉద్యోగులు

## ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆర్టిసి కార్మికుల చిరకాల కోరిక నెరవేరుతుంది

**ఆర్టిసి బీసీ ఉద్యోగుల గౌరవ అధ్యక్షులు, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్**

**జనగామ డిపో లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (ప్రభాత ఉదయం):**

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆర్టిసి కార్మికుల చిరకాల కోరిక మేరకు ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆర్టిసి ఉద్యోగులను, కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసినందుకు ఆర్టిసి బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేక చేశారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్టిసి బీసీ ఉద్యోగుల గౌరవ అధ్యక్షులు,జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ బనుక శివరాజ్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 39000 వేల మంది ఉద్యోగులు, కార్మికులు ఆర్టిసి లో పనిచేస్తూ ఇప్పటివరకు ఎలాంటి ప్రభుత్వ బెనిఫిట్స్ లేకుండా, పిఆర్సి లేకుండా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేకుండా,వారు పనిచేస్తున్న విషయాన్ని గమనించి రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి గొప్ప నిర్ణయం తీసుకొని ఆర్టీసీని ప్రభుత్వం లో విలీనం చేయడం గొప్ప శుభ పరిణామం అని తెలియపరుస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులు ఎన్నో దశాబ్దాల పాటు పోరాటాలు చేసినా కూడా గత ప్రభుత్వాలు విలీనం చేయలేదని, ఈ ప్రజా ప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికులను, ఉద్యోగులను, ప్రభుత్వంలో విలీనం చేస్తూ వారికి ప్రభుత్వం తరపున అన్ని బెనిఫిట్స్ కల్పించడం ఒక గొప్ప నిర్ణయం అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి డిపో సూపర్‌ండెంట్ యాదమని, ఆర్టీసీ డిపో బీసీ సంక్షేమ సంఘం ఉద్యోగ నాయకులు, జి ఆర్ లింగం, దుర్గయ్య, అంజయ్య , కిషన్, నరేందర్, శ్రీకాంత్, ఎల్ ఎల్ పతి , రాజు, సతీష్, రమేష్ శీను. రఘు, వీరస్వామి, మహిళలు ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకుల వద్ద 'నో స్టాక్' బోర్డులు

**నిల్వలు ఉన్న చోటకు జనం పరుగులు.. జనానికి చుక్కలు చూపిస్తున్న చమురు కొరత**

**చాలా బంకుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనం.. స్టాక్ ఉన్న బంకుల వద్ద జనం బారులు**

**పెద్ద డబ్బాల్లో డీజిల్ పట్టించుకుంటున్న జనం**

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27(ప్రభాత ఉదయం)**



జోగుళాంబ గద్వాల జిల్లాలో డీజిల్, పెట్రోల్ లేక జనాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గద్వాల్ జిల్లాలో ఆదివారం, సోమవారాలలో చాలా బంకులలో నో స్టాక్ బోర్డులు దర్శనమిచ్చాయి. స్టాక్ ఉన్న బంకులకు జనం భారీగా పరుగులు పెడుతున్నారు. దీంతో వాహనదారుల తాకిడి తట్టుకోలేక నిర్వాహకులు బంకులు మూసేసి వెళ్లిపోయారు. పెట్రోల్ కావాలనుకునేవారు పట్టు వదలని విక్రమార్కుల్లా గంటల తరబడి బంకుల వద్ద వేచి ఉంటున్నారు. చాలా మంది బాటిళ్లు, ప్లాస్టిక్ డబ్బాలు తీసుకొచ్చారు. మరికొందరైతే మినరల్ వాటర్ క్యాన్‌లు కూడా తీసుకొచ్చి వాటిలో చమురు నింపుకున్నారు. వాహనదారులతో పాటు బాటిళ్లు తీసుకొచ్చిన వారు మరో క్యూ కట్టారు.

**డీజిల్ దొరక్క రైతులు ఆందోళన**

డీజిల్ కొరతతో జిల్లాలోని రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరి కోత మిషన్లకు డీజిల్ దొరక్కపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. డీజిల్ ఉన్న చోట కిలోమీటర్ల మేర క్యూ కడుతున్నారు. రైతులెవరూ ఆందోళన చెందొద్దని వరికోత మిషన్లకు డీజిల్ పంపిణీకి చర్యలు తీసుకుంటామని జిల్లా అధికారులు తెలిపారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27(ప్రభాత ఉదయం)**



ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి రైతన్నలు మోసపోవద్దని గద్వాల మార్కెట్ కమిటి చైర్మన్ కుర్వ హన్మంతు అన్నారు. సోమవారం కేటిదొడ్డి మండలం కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. రైతులు ధాన్యాన్ని బాగా ఆరబెట్టి, ప్రభుత్వం సూచించిన తేమ శాతంతో కేంద్రానికి తీసుకురావాలని కోరారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన డబ్బులను నేరుగా రైతుల ఖాతాల్లోనే జమ చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నారాయణ మండల నాయకులు ఉరుకుందు, ఉప సర్పంచ్ వీరన్న గౌడ్ వార్డు మెంబర్లు జంగిలప్ప,మహిళా సంఘం అధ్యక్షురాలు శకుంతలమ్మ బుక్ కీపర్ పావని, పార్టీ సీనియర్ నాయకులు యుగంధర్ గౌడ్, కొండన్న, వీరేష్, చంద్రశేఖర్, భీమేష్ నల్లారెడ్డి పాల్గొన్నారు

## ఎరువుల కంపెనీ యాజమాన్యాల ఆంక్షలు నిలిపివేయాలి

**ఎరువుల దుకాణాల బంద్ విజయవంతం**

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27( ప్రభాత ఉదయం)**





ఎరువుల కంపెనీల యాజమాన్యాల తీరు వల్ల రైతులు, షాపుల డీలర్లు ఇబ్బందులు పడుతున్నారని, ఆంక్షలు విధించడం మానుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం కేటిదొడ్డి మండలంలో డీలర్లు సీడ్స్, ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ దుకాణాలను మూసివేసి నిరసన తెలిపారు విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల దుకాణాలు స్వచ్ఛందంగా మూసివేశారు ఈ మేరకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మండల వ్యవసాయ అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎరువుల కంపెనీల విధానాలకు నిరసనగా బంద్ నిర్వహించడం జరిగిందన్నారు.. ఎరువుల ధరలు పెరగడం, లింక్ ఉత్పత్తుల వల్ల రైతులపై అదనపు భారం పడుతోందని, రవాణా ఖర్చులతో డీలర్లు నష్టపోతున్నారని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకుని ఎరువుల ధరలు తగ్గించాలని, రైతులకు అవసరమైన ఎరువులు మాత్రమే అందేలా చూడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## ప్రజావాణి అర్జీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (ప్రభాత ఉదయం):**



ప్రజావాణిలో వివిధ సమస్యలతో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోంతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా (247) అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందించి, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణిలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, డిఆర్‌డిఓ నూరుద్దీన్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 28 నుంచి రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (ప్రభాత ఉదయం)**



గద్వాల జిల్లా ప్రతినిధి:జిల్లాలో రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని ఈనెల 28 నుండి మే 23 వరకు నిర్వహించడం జరుగుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి జిల్లా వ్యవసాయ అధికారి వీరప్ప ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు మట్టి నమూనాలు సేకరణ మరియు వాటి ఫలితాల ఆధారంగా ఎరువుల మోతాదును ఎలా వాడుకోవాలో తెలియజేయడం జరుగుతుందన్నారు. అంతేకా కుండా వివిధ పంటలపై ఆశించే చీడపీడల నివారణ అధిగ దిగుబడి రావడానికి తీసుకోవలసిన మేలైన వంగడాల ఎంపిక మేలైన పద్ధతుల గురించి తెలియజేస్తారన్నారు. ప్రకృతి వ్యవసాయం, ఉద్యానవన పంటలు, ఆయిల్ ఫామ్ గురించి అన్ని రకాల కూరగాయల సాగు విధానాలపై శాస్త్రవేత్తలు క్లుప్తంగా వివరిస్తారని అన్నారు. కావున రైతులు ఆయా రైతు వేదికల్లో ఈ కార్యక్రమం నిర్వహించే రోజు అధిక సంఖ్యలో పాల్గొని తమ అనుమానాలను నివృత్తి చేసుకోవాలి అని జిల్లా వ్యవసాయ అధికారి వీరప్ప తెలియజేశారు.

## ఇసుక టిప్పర్ పట్టివేత

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27(ప్రభాత ఉదయం)**



ఎలాంటి అనుమతులు లేకుండా కర్ణాటక రాష్ట్రం నుండి అక్రమంగా ఇసుక రవాణ చేస్తున్న ఓ టిప్పర్ ను సోమవారం కేటిదొడ్డి పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేసినట్లు కేటిదొడ్డి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ తిమ్మప్ప తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా కేఏ50సి2696 నంబర్ గల టిప్పర్ ద్వారా కర్ణాటక నుండి అక్రమంగా గద్వాలకు ఇసుక రవాణ చేస్తున్న క్రమంలో కేటిదొడ్డి గ్రామ శివారులో టిప్పర్ ను స్వాధీనం చేసుకున్నారు. టిప్పర్ ఓనర్ నాగరాజు, డ్రైవర్ ప్రశాంత్ పై కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.



## గోపల్‌దిన్నెలో గడ్డివాములు దగ్ధం

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27(ప్రభాత ఉదయం)**



ఆరు గాలం శ్రమంచి పశువుల కోసం పోగు చేసుకున్న గ్రాసం అగ్నికి ఆహుతైంది. స్థానికులు తెలిపిన మేరకు... ఇటిక్యాల మండలం గోపల్‌దిన్నె గ్రామానికి చెందిన బోయ రంగస్వామి గ్రామ సమీపంలో గల దొడ్లలో 8 ట్రాక్టర్ తో కూడిన రెండు గడ్డి వాములు వేసుకున్నారు. అయితే సోమవారం మధ్యాహ్నం ఒక్కసారిగా మంటలు వ్యాపించి కాలిపోవడంతో రైతు కన్నీమున్నీరయ్యారు. మంటలను చూసిన గ్రామస్తులు ఆర్పేందుకు ప్రయత్నించారు మంటలను అదుపు చేయడం గ్రామస్తులకు సాధ్యం కాలేదు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకునే లోపు రూ. 1.30 లక్షల విలువైన గడ్డి వాములు కాలి బూడిదయ్యాయి. బాధిత రైతును ప్రభుత్వపరంగా ఆదుకోవాలని,, గడ్డివాములకు నిప్పంటిచిన వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.